శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ ఆధ్వర్యంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డిని పూల గజమాలతో, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరంలో రాష్ట్రం కడప జిల్లా ప్రజలకు అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజానీకి కడప జిల్లా ప్రజలకు 2023 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి చెందాలి అంటే టీడీపీని అధికారంలోకి రావాలని టీడీపీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులందరిని అఖండ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా మరొక్కసారి ఈ రాష్ట్ర ప్రజానీకం ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, టీడీపీ నాయకులు, ఎస్సి కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ శంకర్, ఎస్సి సెల్ కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చవలముడి జనార్దన్, యువనాయకులు ఆనంద్, టి.ఎన్.ఎస్.ఎఫ్. కడప పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాథ్, నగర అధ్యక్షుడు అనిల్, నగర ఉపాధ్యక్షుడు చవలముడి వెంకట బ్రహ్మేంద్ర, నగర కార్యనిర్వాహక కార్యదర్శి మేడమ్ నరసింహులు, ఎస్టీ సెల్ నగర ఉపాధ్యక్షుడు కనూరు నాగార్జున, ఎస్సి సెల్ నగర కార్యదర్శి బిల్లా నవీన్, కార్యకర్తలు హుస్సేన్, హరిపెంచల్ తదితరులు పాల్గొన్నారు.

సేవా సమితికి చేయూత

విశాలాంధ్ర-పులివెందుల: సమాజ హితవు కోరి విశిష్ట సేవలందిస్తున్న స్నేహిత అమృతహస్తం సేవా సమితికి ఓ దాత చేయూతనందించారు. ఇది వరకు అద్దె భవనంలో వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహించిన సేవా సమితికి సొంత భవ నంలేదు. దశాబ్దాల కాలం నుంచి ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న సేవా సమితికి శాశ్వత భవనం నిర్మించుకునేందుకు ఓ దాత స్థలాన్ని అందించారు. సేవా సమితి అధ్యక్షుడు రాజు మాట్లాడు తూ ఇంతవరకూ దాతలు, మీడియా, సన్నిహితులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయ బృందం, సేవాసమితి సభ్యుల సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం అన్ని సామాజిక సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. మా సేవలను మెచ్చిన ఓ దాత భవిష్యత్‌లో మరిన్ని సేవలందించే విధంగా స్థలం ఇచ్చారన్నారు. ఈ స్థలం లో భవనం నిర్మించి, విద్యార్థులకు కోచింగ్‌లు, యువతకు మహిళలకు స్వయం ఉపాధి ట్రైనింగ్‌లు, తదితర ప్రజాప యోగ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ ఏడాది ఇదే నెలలోనే నూతన భవన నిర్మాణం కోసం శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో మానవతావాదులు, వితరణ శీలురు,మరింత మంది దాతలు ముందుకు వచ్చి సమాజ శ్రేయస్సు కోసం చేపట్టిన ఈ బృహత్ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని, ప్రతిఒక్కరు తోచినంత సహాయం అందజేస్తారని సేవా సమితి ఆశిస్తున్నట్లు రాజు తెలిపారు. అలాగే ఈ ఏడాది సకల శుభాలు కలగాని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పసుపుల

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎర్రగుంట్ల పురపాలికకు చెందిన పసుపుల రమేష్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ తనను నమ్మి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు, యువ నేత నారా లోకేష్, నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎం.లింగారెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ చదిపిరాళ్ల శివనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశానుసారం టీడీపీ ప్రతిష్టకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

కొత్త పింఛన్లు అందిస్తున్న ఇర్ఫాన్

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధి లోని 13వ వార్డు లో మంజూరైన కొత్త పింఛన్లను వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష లబ్ధిదారులకు అంద జేశారు. ఇర్ఫాన్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా తన వార్డులో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తు న్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి సహకారంతో తన వార్డులో మంజూరైన కొత్త పింఛన్లను లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకుల ను అలరించాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పరిపాల నాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. పులివెందుల బావర్చి రెస్టారెంట్ వారి సౌజన్యంతో మాష్టర్ టి. యువ కిషోర్, యువరాజ డ్యాన్సింగ్ స్కూలు చిన్నారుల ఆధ్వర్యంలో జానపద, సినీ పాటలకు నృత్య ప్రదర్శనలిచ్చారు. ఈ సందర్భంగా చంద్రకళాధరా, భంధన కర్పూర బస్పము నీవేరా (క్లాసికల్ సాంగ్), భజె బాజె దోల్ బాజే, రామ రామ రఘు రామ అని పాడుతున్న హనుమ, నల్లని మబ్బు చాటు కన్నెల దొంగల కిల కిలలాడే, మా గాలోడు వచ్చాడు, జై బాలయ్య జై బాలయ్య, రా రా రెడ్డి నువ్వు ఎట్టాగా, నిన్ను చూడబుద్ది అవుతోంది, సొమ్మసిల్లి పోతున్నావే ఓ చిన్ని రాములమ్మ, భం అఖండ భం భం లాంటి తదితర పాటలు ప్రేక్షకులను రంజింపజేశాయి. ఆదివారంతో పాటు నూతన సంవత్సరం రావడంతో శిల్పారామం సందర్శకులతో కిక్కిరిసింది. కార్యక్రమం లో శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, నృత్య శిక్షకుడు యువ కిషోర్, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

అంతరిస్తున్న ఆహార ధాన్యాల పంటలు

విశాలాంధ్ర-తొండూరు: కాలగమనంలో ఆహార ధాన్యాల పంటలు అంతరిస్తున్నాయి. ముఖ్యంగా సగటు మనిషికి ఉపయోపడే జొన్న, కొర్ర, రాగి, సజ్జ పంటలు చాలా ప్రాంతాలల్లో కనిపించలేదు., వీటినే చిరు ధాన్యాలు లేదా తృణ ధాన్యాలు అని గ్రామీణులు పిలుస్తారు. ఇవన్నీ రబీ సీజన్‌లోనే రైతులు సాగు చేస్తారు. ఆహారం, దాణా, పశుగ్రాసం కోసం నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాలు లేదా వర్షాధారంగా నేలలో నిల్వ ఉన్న తేమ ఆధారంగా వీటిని సాగుచేస్తారు. వీటిలో జొన్న పంట ప్రధానమైనది. భారతదేశంలో పండించే ధాన్యపు పంటలలో జొన్న పంట నాల్గవ స్థానంలో ఉంది. ఏటా రబీలో జొన్న వేయడం రైతులకు పరిపాటి. ప్రకృతి సహకరించినా చిరుధాన్యాల పంటల సాగు పట్ల రైతులు మక్కువ చూపలేకున్నారు. ఒకప్పుడు పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా విస్తారంగా సాగు చేసిన జొన్న పంట కేవలం 10శాతం మాత్రమే కనిపిస్తోంది. ఇందుకు అనేక కారణాలను రైతులు వెల్లడిస్తున్నారు. జొన్న, రాగి, కొర్ర, సజ్జ వంటి చిరుధాన్యాల పంటలు సాగు చేయనికారణంగా వీటిని మార్కెట్‌లో ధర వెచ్చించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ తృణధాన్యాలు దేహదారుడ్యానికి ఆరోగ్య ప్రదాయనిగా ప్రజలు భావిస్తారు. బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చిరుధాన్యాలు దివ్య ఔషదంలా పనిచేస్తాయని వైద్యులు కూడా సలహా ఇస్తుంటారు. ఒకప్పుడు పండించిన జొన్నలను రైతులు ఇళ్ల సమీపంలో పాతరలు, ఇంటిలో కందనాలు తయారు చేసుకుని పదికాలాల పాటు వాటిని పదిలంగా దాచుకునేవారు. ఇప్పటికీ పల్లెటూళ్లలో పాతరలు, కందనాలు కనిపిస్తుంటాయి. ఆహారధాన్యాల పంటలు కనుమరుగైన నేపథ్యంలో అవి కేలవల అలంకరాప్రాయంగా కనిపిస్తున్నాయని రైతులు చెబుతున్నారు. ధన రూపంలో కూడా వీటిని వినియోగించేవారు. వీటి వల్ల పక్షులకు కూడా ఉపయోగముంది. రైతులు పండించిన ధాన్యపు కంకులను ఇంటి గుమ్మం ముందు లేదా పరిసర ప్రాంతాలలో వేలాడదీసేవారు. వీటి వల్ల పక్షులు ముఖ్యంగా పిచ్చుకలకు కొన్నాళ్ల పాటు ఆహారంగా ఉపయోగపడేవి.

కాలక్రమేణా ఆహారధాన్యాల పంటలు అంతరించడంతో పక్షులకు ఆహార సమస్య ఏర్పడింది. అవి కూడా కాలగమనంలో చాలా వరకు అంతరించిపోయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వాలు కిలో రెండు రూపాయల బియ్యం పథకం అమలులోకి తీసుకొచ్చిన తర్వాత రైతులు కూడా చిరుధాన్యాలకు సాగుకు స్వస్తిపలికినట్లు తెలుస్తోంది. కానీ వీటి ఉపయోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వీటిలో పోషక విలువల గురించి కూడా అవగాహన కల్పించాలి. ప్రస్తుతం వీటి ధర కూడా ఆశాజనకంగా ఉంది. కావున వీటిని సాగు చేసే ఉత్సాహం రైతులకు సాగుపై అవగాహన కల్పించాలన్న ప్రోత్సాహం అధికారులకు ఉండాలి. అప్పుడే అంతరించిన చిరుధాన్యాల పంటలు పునర్దర్శనమవుతాయి. ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని ఆశిద్దాం.

నేడు ఉత్తర ద్వార దర్శనం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో అతి పురాతనమైన ఆలయంలో నేడు వైకుంఠ ఏకాదశి పునస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులకు సౌకర్యాలు ఏర్పాట్లును ఆలయ నిత్య సేవకుడు కాశీభట్లసాయినాథ్ శర్మ పరిరక్షణలో భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ పుణ్యభూమి సభ్యులు తెలిపారు. ఆలయంలో తెల్లవారు జామునే ప్రత్యేక పూజా కార్యక్రమాలతో స్వామివారిలను అలంకరిస్తారని వారు తెలిపారు. ఆలయంలోని శ్రీ మోక్ష నారాయణస్వామి వల్లి దేవసేన నిత్య కళ్యాణం మూర్తులైన ఆలయంలో ఈ ఉత్తర ద్వారా గుండా లోనికి ప్రవేశించి దేవతమూర్తులను దర్శించుకుంటే సకల పాపాలు తొలగిపోయి మహా పుణ్యఫలం సిద్ధిస్తుందని వారు తెలిపారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఉమ్మడి జిల్లా అన్నమయ్య తో పాటు పెద్ద నగరాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుంటారని ఏర్పాట్లు క్షుణ్ణంగా ఏర్పాట్లు చేశారు.

పింఛన్లు అందచేసిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం: మండలంలోని 14,గ్రామ పంచాయతీ సచివాల యంలో పరిధిలోని గ్రామాల వారిగా అర్హులైన పింఛన్ లబ్ధిదా రులకు వైయస్సార్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు భాగంగా పింఛన్దాలకు 2,750 పెంచిన పింఛన్లను ప్రజా ప్రతినిధులు నూతనంగా ఎంపికైన సచివాలయ, కన్వీనర్లు తో కలిసి వాలంటీర్లు పంపిణీ చేశారు అందులో భాగం గానే నూతనంగా బాధ్యతలు చేపట్టిన సచివాలయ, కన్వీనర్లు ఉదయం 6 గంటలకే వాలంటీర్లతో కలిసి డోర్ టు తిరిగి పింఛన్ ను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ విధానాన్ని విడతలవారీగా పింఛన్లు రెట్టింపు చేయడం ఇప్పుడు 2,750 పెంచారని పింఛన్దాలకు తెలిపారు పింఛన్దారులు రావే ఎన్నికలను ఉద్దేశించి ప్రతి ఒక్కరు వైఎస్ఆర్ ప్రభుత్వం ఆచరించాలని మీకోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల భాగంగా పత్తి పథకం ఇళ్లకు చదివిస్తున్న ప్రభుత్వానికి మీరు ఆదరించాలని సచివాలయ, కన్వీనర్ జోగయ్య పేర్కొన్నారు అందులో భాగంగానే సోమిరెడ్డి పల్లె సర్పంచ్ రామయ్య తో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు.

దీనజన సేవా సమితి ఆధర్యంలో ఆటల పోటీలు

విశాలాంధ్ర- జమ్మలమడుగు : దీనజన సేవా సమితి ఆధ్వర్యం లో రాజీవనగర్ కాలనీలో గూడెం చెరువు జ్యోతి మనోవికాస కేంద్రం నందు నూతన సంవత్సరమును పురస్కరించుకొని మహిళలకు, విద్యార్థులకు, వికలాంగులకు, మానసిక వికలాంగులకు, యువకు లకు మ్యూజికల్ చైర్ రన్నింగ్ రేస్ ,నిమ్మ కాయ స్పూన్ ఆట, కుంటిఆట, కళ్ల గంతుల ఆటలు దీన జనసేవా సమితి అధ్యక్షులు చంద్రమోహన్, సెక్రటరీ పాల్ సుధాకర్ నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రెసిడెంట్ సెక్రటరీ చంద్రమోహన్ పాల్ సుధాకర్ సీబీట్ బైబిల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేంద్ర, ఏఐసీ ఉమెన్స్ ఐ జిల్లా ప్రెసిడెంట్ విజయలక్ష్మి బహుమతులను పంపిణీ చేశారు.

సర్పంచ్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : మండలంలోని చౌదరివారి పల్లె గ్రామస్తులు ఆదివారం 2023 నూతన సంవత్సరం పురస్కరించుకొని స్థానిక సర్పంచ్ పెద్దిరెడ్డి చిన్న ఓబుల్ రెడ్డిని ఎస్సీ కాలనీకి చెందిన వైసిపి నాయకులు లక్కినేని జయన్న, లక్కినేని రాయప్ప, లక్కినేని రాజారావు, సత్యరాజ్‌లు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని వారన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా చేపడుతున్న పథకాలను ఓర్వలేక టీడీపీ పథకాలపై ఎద్దేవా చేస్తుందని వారన్నారు. కొత్తగా నియమించిన కన్వీనర్లు వాలంటీర్ల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ఉండాలన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం: మండలం కేంద్ర పరిధిలోనే సోమిరెడ్డి పల్లె సచివాలయం -1 కన్వీనర్ గా జోగయ్యను నియమించడంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమాలు ప్రజలకు చేరవేసే విధంగా తన వంతు కృషి చేస్తానని తనకు బాధ్యతలు కల్పించిన వైయస్సార్ పార్టీఅధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ జగన్మోహన్ రెడ్డి కి కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు రఘురామిరెడ్డి రెడ్డి సార్ కి బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి, సభ్యులు రామ గోవిందరెడ్డి మండల అధ్యక్షులు వీర నారాయణ రెడ్డి , సర్పంచులకు ఎంపిటిసి లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబాని అందిస్తామని 2024 ఎన్నికలకు ఆయన గెలుపు కొరకు కృషి చేస్తామని తనకు బాధ్యత కల్పించిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టు పథకాలు ప్రజలకు చేరవేసే విధంగా గ్రామ వాలంటీర్ నియమించడంతో వారిద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు చారవేసే విధంగ కృషి చేస్తానన్నారు.

నగరంలో అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగర వీధుల్లో చలితో వణుకుతున్న అభాగ్యుల కు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం " ఇషాని ఫౌండేషన్ ట్రస్ట్ "ఆధ్వర్యంలో జరిగింది. ట్రస్ట్ అధ్యక్షు లు జి.శివశంకర్ - ట్రస్ట్ చైర్మన్ జి. శివ శంకర్, కార్యదర్శి బి. సుశీల్ కుమార్, సభ్యులు డాక్టర్ టి.సురేష్ బాబు, పి.చిట్టిబాబు, కె.రామకృష్ణలు కలిసి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, పాత కలెక్టరేట్, మద్రాస్ రోడ్డు రోడ్డు, వై జంక్షన్, ఎన్జీవో కాలనీ రోడ్డులలో ఫుట్పాతుల నిద్రిస్తున్న వారికి దుప్పట్లు కప్పారు. కొంతమందికి ప్రత్యక్షంగా దుప్పట్లను అందజేశారు. ఇషాని ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించామని భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అధ్యాపక వృత్తిలో ఉన్న తమకు ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.

అందుబాటులోకి ది ప్రిజన్ రెస్టారెంట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని బిల్టప్ వద్ద విజయ్ దుర్గ గుడి ఎదురుగా అశ్విని, ప్రసన్నల ఆధ్వర్యంలో ది ప్రిజన్ ఏ జైల్, థీమ్ రెస్టారెంట్‌ను విజయ దుర్గగుడి ఆలయ అధినేత దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెస్టారెంట్లో జైలు అనుభూతితో నూతనంగా హోటల్లో రంగంలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. హోటల్ అధినేతలు అశ్విని, ప్రసన్నలు మాట్లాడుతూ ఏపీలో అనంతపురం మొదటి బ్రాంచ్ మా హోటల్ కడపలో రెండో బ్రాంచ్‌గా తెలిపారు. మా హోటల్ ప్రత్యేకత మండీస్ తీర్చిదిద్దడం కడప ప్రజలకు తెలపడం అన్నారు. అలాగే మా రెస్టారెంట్లకు పుట్టినరోజులకు వివాహ శుభకార్యాలకు గెట్ టుగెదర్ సమావేశాలకు ఎంతో సౌకర్యవంతంగా ఉందని తెలిపారు. మా రెస్టారెంట్ సుచి శుభ్రతతో రుచికరమైన వెజ్ నాన్ వెజ్ వంటకాలతో ప్రత్యేక ఆఫర్లతో 25శాతం ఐదవ తేదీ వరకు ఉందునని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరత్, తేజ, హేమంత్, దినేష్, నరసింహ ఆచారి, మిత్రులు పాల్గొన్నారు.

9న వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర- వల్లూరు : భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాల మరియు క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర, మదర్ థెరీసా సేవా సమితి చారిట బుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా కమలాపురం నియోజవర్గంలోని పురుషులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు మదర్ థెరీసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 9160531138, 9550 921600 ,9052798845 పోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు.

7223 మందికి మరింత లబ్ధి

పెన్షన్ కానుక మొత్తం పెంపుపై హర్షం- 264 కొత్త పింఛన్లు మంజూరు
సీఎంకు భాసటగా నిలవాలని జడ్పీటీసీ బాలయ్య పిలుపు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : వైఎస్ఆర్ పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.2500 నుండి రూ.2750కి పెంచి ఆదివారం లబ్ధిదారులకు వాలంటీర్ల ద్వారా అందించిన ప్రభుత్వ చర్యపై ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య హర్షం వ్యక్తం చేస్తూ తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెన్షన్ కానుక మొత్తాన్ని రూ.2750కి పెంచి వచ్చే ఏడాది జనవరి నుండి ఈ మొత్తాన్ని రూ.3వేలకు చేర్చనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరూ భాసటగా నిలిచి, భవిష్యత్ ఎన్నికల్లో జగన్ మరోమారు ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ పరిధిలో పెన్షన్ లబ్ధిదారుల సంఖ్య 8708 మంది ఉండగా అందులో 7223 మంది నిన్నటి వరకు రూ.2500లు పెన్షన్ మొత్తం పొందుతున్నారని ఆయన వివరించారు. ఈ 7223 మందికి రూ.250 అదనంగా అందినట్లు అయిందన్నారు. తద్వారా లబ్ధిదారులకు మరింత ఆర్థిక సహకారం దక్కిందని ఆయన వివరించారు. పురపాలిక పరిధిలో 129, మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో 135 పింఛన్లు కొత్తగా మంజూరు కావడం జరిగిందని గుర్తుచేశారు. అనంతరం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాలయ్య అభిమానులు తెచ్చిన కేక్‌ను కట్‌చేసి వారికి తినిపించారు. మండల ప్రజలు ఈ ఏడాది సుభిక్షంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమాలలో

తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షు లు ఎస్.పుల్లారెడ్డి, పోట్ల దుర్తి సుధా కర్‌రెడ్డి, సత్తార్, రాయుడు, సుధా కర్, నరేష్, షర్ఫుద్దీ న్, ఎస్. నాగార్జున రెడ్డి, మల్లు కేశవరెడ్డి, పద్మనాభ రెడ్డి, నెల్లూరు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రామభక్తులకు అన్నప్రసాదం

డిప్యూటీ ఈఓ నటేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రామాలయానికి వచ్చే భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా టీటీడీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామభక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు టీటీడీ డిప్యూటీ ఈఓ నటేష్‌కుమార్ తెలిపారు. ఆదివారం జనవరి 1 సందర్భంగా టీటీడీ అధికారులు రామాలయం ఎదురుగా వున్న రామ కుటీరంలో దాదాపుగా రోజు 250మందికి అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ ఈఓ తెలిపారు. ఇది మంచి శుభపరిణామమని భక్తులకు ఎక్కడికి పోకుండా రామాలయం ఎదురుగానే అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు కూడా ఈ అన్నప్రసాదం ఏర్పాటు చేయడం వలన పెద్దఎత్తున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇది మంచి పద్ధతి అని రాబోవు రోజుల్లో భక్తులు గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి అన్నప్రసాదం ఎక్కువ మందికి చేసే విధంగా టీటీడీ అధికారులు కృషి చేయాలని భక్తులు అంటున్నారు. నూతన సంవత్సరం కావడంతో రామాలయానికి వేకువజాము న నుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి వేకువజామున ప్రత్యేక అలంకరణ, అభిషేకం, ప్రత్యేక అలంకరణ ఏర్పాటు చేయడంతో కడప జిల్లా నుంచి పెద్ద ఎత్తున భక్తులు కోదండరాముని దర్శించుకొని రాముని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఈవో నటేష్‌కుమార్, టీటీడీ సూపరింటెండెంట్ వెంకటేశమయ్య, టీటీడీ ఇన్‌స్పెక్టర్ ధనుంజయులు, సీనియర్ జర్నలిస్టు యనమదల కిరణ్‌కుమార్, విశాలాంధ్ర విలేకరి గుండ్రాతి మహేశ్వరయ్య, పెద్దఎత్తున భక్తులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు. కొసమెరుపు ఏమనగా అన్నప్రసాదం బాగుందని భక్తులు ఈ సందర్భంగా పేర్కొంటున్నారు.

హార్సిలీ హిల్స్‌లో పర్యాటకులు సందడి

విశాలాంధ్ర- బి.కొత్తకోట: ఆంధ్ర పేద వాడి ఊటీగా పేరుగాంచిన ప్రముఖ పర్యాట కేంద్ర మైన హర్సీ లీహిల్స్ లో నూతన సంవత్సర పురస్కరించుకొని పర్యాటకులు ఆదివారం భారీగా తరలివచ్చి ఆనందావస్తవాల్లో సందడి చేశారు సముద్రమట్టానికి 4312 అడుగుల ఎత్తులో ఉన్న ఆహ్లాదకరమైన వాతావరణానికి పకృతి అందాలకు నిలవైన హర్సిలీ హిల్స్ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి సుదీర ప్రాంతాల నుంచి పర్యాటకులు రావడం సంవత్సరం సంవత్సరం ఆనవాయితిగా వస్తుంది కరోనా ప్రభావం ఇప్పటివరకు పెద్దగా కనిపించకపోవడంతో ఈసారి కొండపైకి పర్యాటకులు భారీగా తరలివచ్చారు శనివారం ప్రారంభమైన రద్దీ జనవరి ఒకటో తేదీ రాత్రి వరకు సందర్శకులు సందడి ఎక్కువగా ఉంది అటవీ పర్యాటకశాఖ తోపాటు ప్రైవేటు అతిథి గృహాలను బుక్ చేసుకున్న పర్యాటకులు ముందస్తుగా కొండపై చేరుకొని ఈ ఎడాదికి వీడ్కోలు పలకడంతో పాటు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలు చేసుకున్నారు హిల్స్ లోని గాలి బండ మ్యూజియం అటవీ శాఖ సముదాయంలో మానస సరోవరం ముసుళ్ళకొలనా చిల్డ్రన్స్ పార్కులలో పర్యాటకులు కనువిందు చేస్తూ యువత కేరింతలతో కొండ అందాలను ఆస్వాదించారు ప్రత్యేకించి ఏనుగు మల్లమ్మ దేవాలయంలో సందర్శకులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ వారు అందించారు ఎలాంటి అవాంఛనీ సంఘటనలు చోటు చేసుకోకుండా బి. కొత్తకోట ఎస్సై రాంమ్మోహన్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు పర్యాటకులను దృష్టిలో ఉంచుకొని టూరిజం శాఖ ఆధ్వర్యంలో రుచి రమైన వంటలు అందించినట్లు శాఖ అసిస్టెంట్ మేనేజర్ సాల్విన్ రెడ్డి తెలిపారు అలాగే కొండపైకి వెళ్లే సందర్శకుల కోసం మదనపల్లి ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి ఆర్టీసీ బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశారు

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి , మాజీ ఎంపీపీ రెడ్డయ్య ల ఆధ్వర్యంలో రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కి వెల్లువలా ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.భారీ కేక్ ను కట్ చేసి శ్రీకాంత్ రెడ్డి నీ గజ మాలలు వేసి దుస్సాలువాలలతో ఘనంగా సత్కించారు. శ్రీకాంత్ రెడ్డి కి మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేశారు.ఎంపిపి సుదర్శన్ రెడ్డి కి మండలం లోని సర్పంచులు, ఎంపిటిసి లు వైయస్ఆర్ సిపి నాయకులు గజమాలలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.యి కార్యక్రమంలో వైస్ ఎంపిపి సమరసింహా రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవిరాజు, కో అప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి, సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్రమన, ఎంపిటిసి లు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు,ఉప సర్పంచ్ రాజ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసి లు వైయస్ఆర్ సీపీ నాయకులు శిద్దారెడ్డి, నాగముని , లక్ష్మి రెడ్డి, నారద, వెంకట్రాంరెడ్డి, చిన్నప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

కమశిక్షణతో పని చేయండి
టీడీపీ జాతీయ నాయకులు చంద్రబాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ కొరకు రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేయాలని టీడీపీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. మంగళగిరిలో గల తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు నాయుడును టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు క్రమశిక్షణ కార్యకర్తగా పనిచేస్తూ ఆయనను ముఖ్యమంత్రి చేయాలన్నదే లక్ష్యం అన్నారు. తెలుగుదేశం పార్టీని ముందుకు తీసుకొని పోవడంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అందరినీ కలుపుకొని ముందుకెళ్తానని తెలిపారు.

ఎస్టీయూ కేలండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురంలో నూతన ఆంగ్లనామ సంవత్సరం పురస్కరించుకుని ఎస్టీయు రూపొందించిన 2023 కేలండరును ఆదివారం ఆవిష్కరించారు. ఆ మేరకు ఎస్టీయూ నాయకులు మండల విద్యాశాఖాధికారి మూలి వెంకటనారాయణరెడ్డికి కేలండరు, డైరిని అందజేశారు. ఏడాది పొడవునా ప్రజలు సుఖసంతోషాలతో మెలగాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్టీయూ పులివెందుల రీజియన్ నాయకులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో బిక్షాటన చేసే కొంత మంది పేదలకు టీడీపీ పార్లమెంటరీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్ దుప్పట్లను ఆదివారం పంపిణీ చేశారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ఈ కార్యక్రమంలో చేపట్టారు. చలికావడంతో బిక్షాటన చేసే కొంత మంది వృద్దులు ఎక్కడపడితే అక్కడ పడుకుని చలికి వణుకుతూ ఉన్న సంగతి తనను కలచివేచిందని రవికుమార్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ క్రమంలో వేంపల్లె పంచాయతీ పరిధిలో సుమారు 30 మందిని గుర్తించి వారందరికీ దుప్పట్లను అందజేసి తన వంతు సాయం అందించానని ఆయన స్పష్టంచేశారు. దుప్పట్లను అందజేసిన రవికుమార్‌కు వారందరూ అభినందనలు తెలిపారు.

న్యూఇయర్ వేడుకల్లో తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన న్యూఇయర్ వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు తులసిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్కరూ సుఖవంతమైన జీవనం సాగించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీపీకి శుభాకాంక్షలు

విశాలాంధ్ర -రామసముద్రం: రామసముద్రం మండల ఎంపీపీ డాక్టర్ బి ఎం కుసుమకుమారికి వైస్ ఎంపీపీ వెంకట రమణారెడ్డి కి 2023 నూతన సంవత్సరము పురస్కరించుకుని ఆదివారం పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు పూలమాలవేసి వీరికిశాలువతో ఘనంగా సత్కరించారు అలాగే మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ప్రభాకర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని సున్నపురాళ్ల పల్లె గ్రామంలో గల చర్చిలో సర్పంచ్ శ్రీమతి తొడిమ వరలక్ష్మీ ఆధ్వర్యంలో 2023 నూతన ఏడాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె కేక్‌ను తన భర్త మణినాథరెడ్డితో కలిసి కట్ చేసి చిన్నారులకు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటి ఆశలతో 2023కు స్వాగతం పలుకుతున్నట్లు వెల్లడించారు. భగవంతుని కృపతో పేద, మధ్యతరగతి కుటుంబాలు మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని వారుఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు భూమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, కోటా మహేశ్వర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, జయవర్ధన్‌రెడ్డి, మహానందిరెడ్డి, దంతం అర్జున్, హరీష్‌రెడ్డి, మునగాల శేఖర్‌రెడ్డి, ప్రసాద్, దంతం చిన్నారి, గురిజాల మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు స్వీట్లు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : పట్టణంలోని 26వ వార్డులో పింఛన్‌దారులకు వార్డు ఇన్‌ఛార్జి పాలగిరి ఖాజా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం 26వ వార్డులో ఉన్న 270మంది పింఛన్‌దారులను వార్డు ఇన్‌చార్జి పాలగిరి ఖాజా స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే కొత్తగా మంజూరైన 13 పింఛన్‌దారులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

అమీర్‌బాబుకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టి.ఎన్.ఎస్.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మసాపేట శివ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ ఇంచార్జ్ వి.ఎస్.అమీర్‌బాబుని గజమాలతో,శాలువతో ఘనంగా సత్కరించి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమీర్‌బాబు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, నాకు సన్మానం చేసిన మాసాపేట శివ బృందానికి ధన్యవాదాలు తెలిపి ఎల్లప్పుడూ నా సహాయ సహకా రాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కడప శంకర్, ఎస్సి సెల్ కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చవలముడి జనార్ధన్, యువ నాయకులు ఆనంద్, టి.ఎన్.ఎస్.ఎఫ్. కడప పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ విశ్వనాథ్, టి.ఎన్.ఎస్.ఎఫ్. నగర అధ్యక్షుడు అనిల్, టి.ఎన్.ఎస్.ఎఫ్. నగర ఉపాధ్యక్షుడు చవలముడి వెంకట బ్రహ్మేంద్ర, టి.ఎన్.ఎస్.ఎఫ్. నగర కార్యనిర్వాహక కార్యదర్శి మేడమ్ నరసింహులు, ఎస్టీ సెల్ నగర ఉపాధ్యక్షుడు కనూరు నాగార్జున, ఎస్సి సెల్ నగర కార్యదర్శి బిల్లా నవీన్, పార్టీ కార్యకర్తలు హుస్సేన్, హరిపెంచల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావుకి శాలువా కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి సన్మానించారు. అనంతరం నీలి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్సాహంతో ముందుకు వెళుతుందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు త్వరలో అన్ని జిల్లాలలో కూడా జోడో యాత్రలు నిర్వహిస్తామన్నారు. 2023 నూతన సంవత్సరం జిల్లా ప్రజలలో నూతన ఉత్సాహాన్ని నింపాలని అభిలాషించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సుభిక్షంగా ఉండాలని, నిరుద్యోగులకు ఈ సంవత్సరం ఉపాధి అవకాశా లు మెండుగా ఉండాలని, పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని, రాష్ట్రం లో ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా నాయకులు జాధవ అశోక్ రావు, రేవంత్, అశోక్ కుమార్, శ్రీనివాసులు, నగర మహిళ అధ్యక్షురాలు లావణ్య, సత్యం పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం మండల నాయకులు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో మండల కన్వీన రాఘవరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ముందుగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు ఒకరినొకరు తినిపిస్తూ ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు ప్రారంభించారు. అనంతరం టిడిపి నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు, అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా, మాజీ ఉపాధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, మాజీ ఆరోగ్య కేంద్రం చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, నాగిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, శంకర్‌యాదవ్, సూర్య స్కూల్ సుబ్బారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి పొడదుర్తి సర్పంచ్ ప్రతాపరెడ్డి, రవిశంకర్ యాదవ్, పరంధామరెడ్డి, చెప్పలి టిడిపి నాయకులు ఆర్అండ్‌బి రమణ, హైదర్, ఐటీడీపి నరసింహ, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మెరిన్ జిమ్ ప్రసాద్, కొర్రపాటి ప్రవీణ్ కుమార్, గణపతి, కదిరయ్య, శీను, మల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐకు ఘనసన్మానం

విశాలాంధ్ర- అట్లూరు : అట్లూరు ఎస్ఐగా నూతనం గా బాధ్యతలు చేపట్టిన సికె రాజును ఆదివారం అట్లూరు పోలీసు స్టేషన్‌లో వైసీపీ మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య కలిసి పుష్పగుచ్ఛంతో పాటు దుశ్శాలువతో సన్మానించి స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ సమస్యలపై ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎస్ఐ సానుకూలంగా స్పందించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే అన్నివర్గాల ప్రజలకు సహకరించి సమన్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సంఘం అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని గాండ్ల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ, సజ్జన గాండ్ల సంఘం వెబ్సైట్ ఆవిష్కరణలో గాండ్ల సంఘం నేతలు కొత్త మద్ది నారాయణ, నాయకులు యెర్వ ప్రసాదులు పేర్కొన్నారు. ఆదివారం నగర శివారులోని దుర్గా టెంపుల్ ఎదురుగా గాండ్ల సంఘం కళ్యాణ మండపం స్థలంలో గాండ్ల సంఘం అధ్యక్షులు ఇసికాల రామప్ప, యువజన సంఘం అధ్యక్షులు నందారపు శివకుమార్‌ల ఆధ్వర్యంలో సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ, సజ్జన గాండ్ల సంఘం వెబ్సైటు ఆవిష్కరణ, నూతన సంవత్సర సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్త మద్ది నారాయణ, యేర్వ. ప్రసాదులు హాజరై మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. అన్ని రంగాలలో గాండ్ల సంఘం అభివృద్ధి చెందేల మనమందరం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. గాన సంఘం అందరూ ఒకే వేదిక పైకి వచ్చి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, యువజన సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో న్యూఇయర్ సందడి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం న్యూఇయర్ సందడి కనిపించింది. కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో న్యూఇయర్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆ పార్టీ శ్రేణులు కూడా కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకుని శ్రీనివాసరెడ్డిని పుష్పగుచ్చాలతో దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్‌పార్టీ అంకితభావంతో కృషి చేస్తుందన్నారు. సకాలంలో వర్షాలు కురవాలని, ప్రకృతి వైపరీత్యాల నుంచి అన్నదాతలను గట్టెక్కించాలని, ముఖ్యంగా ఒమైక్రాన్ బిఎఫ్-7 వేరియంట్ నుంచి ప్రజలకు విముక్తి కలగాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే పసిడి పంటలో ధాన్య రాసులతో సిరిపంసడలతో తులతూగాలని, అన్నిటికి మంచి రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, నర్రెడ్డి శంకర్‌రెడ్డి, మహేంద్ర, మనోహర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతికతతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-ఖాజీపేట : వ్యవసాయ సాగులో రైతులు సాంకేతికతను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించవచ్చని ఏఓ నాగార్జున, ఏరువాక కేంద్రం సమన్వయకర్త మురళీకృష్ణ, కెవికె శాస్త్రవేత్త శిల్పకళ పేర్కొన్నారు. మండల పరిధిలోని తిప్పాయపల్లె గ్రామంలో డ్రోన్ పరికరం ద్వారా రసాయనిక పురుగు మందుల ఎవినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రిలయన్స్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డ్రోన్ పరికరంపై డెమో నిర్వహించారు. వ్యవసాయ శాఖ 40 శాతం నుంచి రాయితీతో డ్రోన్ పరికరాలను అందించనున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రోన్ పరికరం ద్వారా మందులు పిచికారి చేయడం వలన సమయం ఆదాతో పాటు మంచి దిగుబడులు సాధించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. రైతు తవ్వా ఈశ్వర్‌రెడ్డి పొలంలో డ్రోన్ పరికరం వినియోగంపై కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి వ్యతిరేక విధానాలతో భవిష్యత్ ప్రశ్నార్థకం

విశాలాంధ్ర-ముద్దనూరు : ఎస్ఎఫ్ఎస్ఐ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ వివేకవర్ధిని ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో శని వారం జిల్లా కార్యదర్శి వినయకుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఎస్ఐ 1970 డిసెంబర్ 30న అధ్య యనం, పోరాటం, నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలుగా ఏర్పాటైందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు విద్యాపరంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ అనేక విజయాలు సాధించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న నూతన జాతీయ విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ఐ మండల కార్యదర్శి నవీన్, పట్టణ నాయకులు మహేష్, సురేష్, అరుణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

'తుంగా' ఆధ్వర్యంలో న్యూఇయర్ సంబరాలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గత ఏడాదికి వీడ్కోలు పలికి 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్థానిక పురపాలిక 5వ వార్డు కౌన్సిలర్, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ తుంగా వెంకటరామిరెడ్డి సారథ్యంలో ఘనంగా వేడుక జరిగింది. తన కార్యాలయంలో అభిమాను లు, శ్రేయోభిలాషులు, వైసీపీ నాయకులు, కార్య కర్తలు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఆయన భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. శనివారం రాత్రి, ఆదివారం మధ్యాహ్నం విందు భోజనాలు ఏర్పాటు చేశారు. వెంకటరామిరెడ్డి స్వయంగా ఆహుతులకు భోజనాలు వడ్డించారు. పుర ప్రజల జీవితాలలో ఈ ఏడాది వెలుగులు విరసించాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తుంగా వెల్లడించారు. ముఖ్యంగా రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండడం ద్వారా కర్షకుల లోగిళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరినీ పేరు పేరున పలకరించిన తుంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ నాగిరెడ్డి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి జయరామకృష్ణారెడ్డితో పాటు తుంగా జగన్నాథ్‌రెడ్డి, తుంగా రామకృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, శివారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, రామిరెడ్డి, చంద్ర, రామాంజనేయరెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుధకు ఘన సన్మానం

విశాలాంధ్ర-అట్లూరు : మండల వైసీపీ నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య కుటుంబ సమేతంగా వారి సతీమణి మాజీ ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, వారి తనయుడు యువ నాయకుడు మనోజ్‌కుమార్‌రెడ్డిలు బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధను కడప నగరంలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలమొక్కలు, దుశ్శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధ మాట్లాడుతూ అట్లూరు మండలంలో నాయకుల మధ్య ఎలాంటి వర్గపోరు లేకుండా కలిసి మెలిసి పార్టీని బలోపేతం చేయాలని రెడ్డయ్యకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త, నాయకులు కలిసి మెలిసి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ వైసీపీ సీనియర్ నాయకులు పుత్తా శ్రీరాములు, ఎద్దారెడ్డి, అట్లూరు మండల నాయకులు పొత్తపి నరసింహ, పొత్తపి పెంచలయ్య పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్ అధ్యక్షతన మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), నాయకులు పెనుమాల రఘురామిరెడ్డి, దుంప నాగిరెడ్డి, శీలం శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ చంద్ర యాదవ్, చంద్రారెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డిలతో కలిసి ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

పింఛను కానుక రూ.250 పెంపు
డిప్యూటీ సీఎం అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో వైయస్సార్ పెన్షన్ కానుక రూ.2,750.00లకు పెంచారని అవ్వ తాతలు, అక్క చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో పెంచి ఇవ్వడం జరుగుతోందని ఉప ముఖ్య మంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా అన్నారు. ఆదివారం నగరంలోని 25, 34 వ డివిజన్ పరిధిలలో వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమం ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు. అవ్వ తాతలకు, అక్కా చెల్లెమ్మలకు, వితంతువులకు, వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు రూ.3 వేల వరకు పెంచుకుంటూ పోతానన్న మాటకు కట్టుబడి ఈరోజు రూ. 250 లు పెంచి రూ.2500-00 నుండి రూ.2750-00 లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ, 34 వ డివిజన్ కార్పొరేటర్ అలీ అక్బర్, ఇతర కార్పొరేటర్లు షేక్ మొహమ్మద్ షఫీ, అజ్మతుల్లా ఖాన్, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్నారై తోట కృష్ణ, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం 13,14 వార్డులకు సంబంధించి అంకాలమ్మపేట సచివాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాగా సామాజిక భద్రతా పింఛన్ రూ.250లు పెంచిన నేపథ్యంలో 26వ వార్డు కౌన్సిలర్ వై లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన 17 మంది పింఛన్‌దారులకు వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ చేతుల మీదుగా సొమ్ము అందజేశారు. అంతకు ముందు కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. పింఛన్ పెంపుతో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలుపుకున్నారని వైసీపీ శ్రేణులు వెల్లడించారు. పేదల జీవితాల్లో ఆశాకిరణంగా సీఎం జగన్ మారారని, అలాగే వికలాంగులకు కూడా కొత్తగా కొన్ని మంజూరయ్యాయన్నారు. అర్హత ఉండి పింఛన్ మంజూరుకాని వారు ఉంటే వారి వివరాలు అందజేయాలని సచివాలయ ఉద్యోగులు కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజుల్లా, వైసీపీ నాయకులు వీరారెడ్డి, పౌరసరఫరాలశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, వై పద్మనాభరెడ్డి, కొంగన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్లేట్లు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించు కొని కమలాపురం షేక్ దత్తు ఫ్యామిలీ ఆధ్వర్యంలో వికలాంగులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఆదివారం స్థానిక కూరగాయల మార్కెట్‌లో ప్రముఖ పండ్ల వ్యాపారి కమలాపురం షేక్ దత్తు కుమారులు ఖాదర్‌బాష, షఫీవుల్లా, ఆలీషేర్, ఖాదర్ వల్లిలు సంయుక్తంగా వికలాంగులకు ప్లేట్లు పంపిణీ చేశారు. అనంతరం ఖాదర్‌వల్లి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. తాము చేస్తున్న వ్యాపారంలో వచ్చిన లాభంలో సేవా కార్యక్రమాలకు కొంత డబ్బు వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా వికలాంగులకు సేవా కార్యక్రమాలుచేస్తూ వారికిఅండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ పాల్గొన్నారు.

అభిమానుల మధ్య భూమిరెడ్డి సూర్య న్యూఇయర్ వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు : 2023 నూతన సంవత్సరం సందర్భంగా అభిమానుల మధ్య భూమిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి ఘనంగా నూతన సంవత్సర వేడు కలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం తన నివాసం లో తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. తమ అభిమాన నేత నూతన సంవత్సరం లో రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి సామాజికంగా సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

న్యూఇయర్ వేడుకల్లో చిత్తా విజయప్రతాప్‌రెడ్డి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : ఘనంగా నూతన సంవత్సర వేడుకల్లో ఆదివారం స్థానిక సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ప్రిన్సిపల్ సునంద రెడ్డి ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరం 2023 ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని పేర్కొన్నారు. చేదు జ్ఞాపకాలు మర్చిపోయి మధుర జ్ఞాపకాలను ఆస్వాదిస్తూ ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో కొత్త సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, నియోజవర్గ అభిమానులు ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాపరెడ్డికి శాలువా పూలమాలలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి యువ నాయకుడు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, సుధీర్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి దాదాపు 1500 పైగా అల్పాహార విందును ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా



ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలను లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యలు తెలిపారు. వీరితో పాటు జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రావిరాజు, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, వైస్ ఎంపీపీ సమరసింహారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, ఎంపిటిసిలు శంకర్ నాయుడు, జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు శిద్దారెడ్డి, సభాపతి నాయుడు, నాగముని, నారద, మల్లేష్, తదితరులు ఉన్నారు.

కలకడ సీఐగా నాగేంద్ర

విశాలాంధ్ర-కలకడ : మండల కేంద్రమైన కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. నాగేంద్ర బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న సురేష్ రెడ్డి పోరుమామిళ్లకు బదిలీ కావడంతో గత నెల రోజులుగా సిఐపోస్టు ఖాళీగా ఉండటంతో ఎట్టకేలకు శనివారం కడప ఎసిబిలో సిఐగా విధులు నిర్వహిస్తున్న నాగేంద్ర బాధ్యత చేపట్టారు. ఆయన మాట్లాడుతూ లాఅండ్ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారిస్తానని, రోడ్డు భద్రత నియమాలను పాటించ కుంటే చర్యలు తప్పవని అన్నారు. మండలంలో జూదం, పేకాట, నాటు సారాతయారీ చోరీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు.

క్రికెట్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- ములకలచెరువు : ములకల చెరువు ఆదర్శ పాఠశాల విద్యార్థులు నెల్లూరులో జరిగిన అండర్13 స్టేట్స్ లెవల్ సూపర్ సెవెన్ క్రికెట్ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు షేక్ సలాం, వినయ్ చందర సాయి తృతీయ స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ కవిత, పిడి ముషాహిద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

జనం మెచ్చిన నేత సీఎం జగన్

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలో నంబర్ వన్ ముఖ్య మంత్రి జనం మెచ్చిన నేత సీఎం జగన్మోహన్ రెడ్డినని పీలేరు వైఎస్ఆర్సిపి యువనాయకులు 16వ వార్డు సభ్యులు అబిద్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకుసీఎం ఇచ్చిన మాట ప్రకారం అలాగే తమ వార్డులో అర్హులైన పింఛన్దారులకు నేరుగా తనే స్వయంగా ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచిన పెన్షన్లను అందివ్వడం జరిగిందని ఆయన తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యలేని సాహసోపేతమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అందుకే దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డి చరిత్ర కెక్కారని ఆయన అన్నారు.

కంబారయుడు స్వామి తిరునాళ్ళ

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని స్థానిక కంప సముద్రం పంచాయతీ లోని గుడ్లవారిపల్లి వద్ద వెలసి ఉన్న శ్రీ కంబా రాయుడు స్వామి తిరునాళ్ళ కార్యక్రమం జనవరి నెల ఒకటవ తేదీ ఆదివారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులను అలరించడానికి చెక్క భజనలు కులుకు భజనలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారినీ దర్శించి కాయ కర్పూరము సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు.

వైకుంఠ ద్వార దర్శనం

విశాలాంధ్ర-చిట్వేలి : మండలంలోని పలు ఆలయాలలో వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. మండలంలోని స్థానిక సోమేశ్వర స్వామి దేవస్థానం కన్యక పరమేశ్వరి ఆలయం అగ్రహారంలో వెలసిన వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రత్యేక వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. అలాగే స్థానిక మూల రోడ్డు వద్ద వెలసిన శ్రీ రాములు తాత దేవస్థానము నందు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు అగ్ని గుండా ప్రవేశ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ పెద్దలు తెలియజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -మదనపల్లి: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసిన తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి సురేంద్ర యాదవ్ఈ కార్య క్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మదిపట్ల సూర్య ప్రకాష్,బీసీ సెల్ అధికార ప్రతినిధి త్యాగ రాజు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ అయుబ్, బెస్త బీసీ సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్ దుర్గ రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి మోహన్ రెడ్డి, అంజి, శంకర్ రెడ్డి,అలం వలి, మూర్తి స్వామి పాల్గొన్నారు.

ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : 2023 నూతన సంవత్స రాన్ని పురస్కరించుకుని ఆదివారం పెనగలూరు సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నాయకులు సమన్వయం తో వెళ్లి ఎస్ఐ ఎస్జి హెమాద్రిని కలసి అప్యాయంగా పలకరించి పూలబొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు.

సందడిగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. శనివారం అర్థరాత్రి పలు వీధుల్లో యువకులు ఎక్కువగా వేడుకల్లో పాల్గొనడమే కాకుండా కేక్లు కట్చేసుకొని సంబరాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం స్థానిక ఎస్ కే ఫంక్షన్ హాల్లో జెడ్పిటిసి భానుభీ ,వారి కుమారుడు ఖాదర్ మోహిద్దీన్(ఎస్ కే),ల్ల ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ యదు భూషణ్ రెడ్డి,మండల వైసీపీ మైనార్టీ యువ నాయకులు నిజాముద్దీన్,మండల వైసిపి యువ నాయకులు వెంకట శివారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర నాయుడు,వైసీపీ నాయకులు వేణుగోపాల్, సుధాకర్ రెడ్డి, గోపిరెడ్డి, విశ్వనాథ రెడ్డి, కేవీ రెడ్డి,పెద్దప్ప, సుబ్బారెడ్డి,నాగ భూషణ్ నాయుడు, ఆమీన్,బ్రహ్మానంద రెడ్డి, వెంకటాద్రి మరియు వైసీపీ మైనార్టీ నేతలు,పలు గ్రామాల వైసీపీ నాయకులు వందలాది సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి ఒకరికొకరు హ్యాపీ న్యూ ఇయర్ చెప్పుకొని ఎమ్మెల్యే కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఒక విధంగా ఒక ఎన్నికల వాతావరణం తలపించింది. అనంతరం వాహనాల్లో నియోజకవర్గ ఎమ్మె శ్రీకాంత్ రెడ్డి వద్దకు వెళ్లి శుభాకాంక్షలు అందజేయడం కనిపించింది. అలాగే స్థానిక అధికారులు,పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ లు ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలను అందజేశారు.నేతల ఇళ్లల్లో ఘనంగా నూతన సంవత్సరవేడుకలు జరుపుకున్నారు.

టీడీపీ నేతకు శుభాకాంక్షలు తెలిపిన రవిచంద్రారెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని టిడి పి జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియో జకవర్గ ఇన్చార్జ్, జనం మెచ్చిన నేత,మంచి మనిషి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్రారెడ్డి మరియు టీడీపీ నాయకులు కిషోర్ కుమార్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం విశాలాంధ్ర క్యాలెండర్ను కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పత్రికల రంగంలో నిజాల్ని నిర్భయంగా వెలికితీస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా విశాలాంధ్ర దినపత్రిక ముందుకెళుతుందని ఆయన తెలిపారు. కుప్పం రవిచంద్ర రెడ్డి తో పాటు పీలేరు నియోజకవర్గ టిడిపి నాయకులు నేతలు పీలేరు నియోజకవర్గంలోనిఆరు మండలాల నాయకులు టిడిపి మండల ఇన్చార్జిలు, కార్యదర్శులు, సర్పంచులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, నల్లారి అభిమానులు, కిషోర్ కుమార్ రెడ్డికి అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేకంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో ఫలించిన సీఐ వ్యూహం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ సర్కిల్ పరిధిలో 2023 నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా ఎక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సీఐ ఎస్ విశ్వనాథరెడ్డి తీసుకున్న వ్యూహం ఫలించింది. అన్నమయ్యజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి శివభాస్కర్ రెడ్డి అద్వర్యంలో పోలీసు నిబంధనలు పక్కాగా అమలు చేశారు. మద్యం సేవించి రోడ్లపైకి రాకుండా, అతివేగంగా వాహనాలను నడపకుండా, బహిరంగ ప్రదేశాలలో కేక్ కట్ చేయకుండా, బాణాసంచా పేల్చకుండా పోలీసులు అదుపు చేశారు. రాత్రంతా పోలీసులు నిద్ర లేకుండా పెట్రోలింగ్ కొనసాగించారు. అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండా పోలీసులు పగడ్బందీ చర్యలు చేపట్టారు. ప్రధాన కూడళ్ళలో పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. అల్లరి మూకల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు.నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి.

బండెన్న స్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-బి.కొత్తకోట : బీ కొత్త కోట మండలం బీరంగి పంచాయతీ గూగుట్ట కొండలో వెలసిన బండెన్న స్వామి దేవాలయానికి నూతన సంవత్సరం పురస్కరిం చుకొని భక్తులు పోటెత్తారు పడమటి మండలాల భక్తులతో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ధర్మకర్త మరియు పీఠాధిపతి అయిన పగడాల లక్ష్మీపతి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు ఇక్కడికి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు ఈ దేవాలయంలో నూటపదకొండు దేవతా విగ్రహాలు నెలకొల్పడం భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ పూజల్లో ప్రముఖులు బి కొత్తకోట సింగల్ విండో అధ్యక్షులు అమర్నాథ్ బి కొత్తకోట రైతు సంఘం నాయకులు శెట్టిపల్లి దాదం రఘునాథరెడ్డి లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులను పరామర్శించిన రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని కసిడి గారిపల్లె పంచాయతీ లోని పలు గ్రామాలలో ఆదివారం సూర్యనారాయణ పురంలోని అర్ల వేంపల్లి గంగయ్య కుమార్ కసిరెడ్డి గారి పల్లెలో అరిగల నారాయణ, కొత్తపల్లిలో పూజారి ఓబయ్య, మాదాసు బలరామ్, కుటుంబాలను అలాగే ఇటీవల చెరువులో పడి మృతి చెందిన చింతకాయల ప్రసాద్ వారి కుటుంబ సభ్యులను ఆదివారం రమేష్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతోషంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బాధితులతో మాట్లాడురు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడవకుటి సుబ్బరాయుడు, చిట్టి రెడ్డయ్య, రాజా నాయక్, బాలయ్య, నందెం రామ సుబ్బారెడ్డి, బాలకృష్ణ, వెంకటేష్ కుమార్ పాల్గొన్నారు.

7న నగరి యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర -సుండుపల్లె : నగిరి యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రామాంజులు నాయుడు ముడి మల్లికార్జున నాయుడులు తెలిపారు. సుండుపల్లి మండలంలోని క్రీడాకారుల కోసం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ పించా ప్రాజెక్టులో జరుగుతుందని తెలిపారు. గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి 30000, ద్వితీయ బహుమతి 15వేల రూపాయలు అంద జేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 5వ తేదీలోపు తమ జట్టు పేర్లను ఆర్గనైజర్కు చరవాణి ద్వారా సంప్ర దించి నమోదు చేసుకోవాలని కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్7975869846 ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చని అన్నారు.

మంత్రి పెద్దిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బృందం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హెమనవర్మ, జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, రైల్వేకోడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచి తోట శివసాయి, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు తొండం రాజేంద్ర,సింగమాల రాజగోపా ల్, కొరముట్ల చంద్రశేఖర్, పందేటి జనార్దన్ రాజు, శ్రీరామ్ వినోద్,కంచర్ల రమణారెడ్డి,కంపరాజు నాగేంద్రరాజు, ఆర్వీ రమణ, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సుంకేసుల రఫీ తదితరులు మంత్రి నివాసానికి వెళ్లి పూలబొకే అందజేసి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు.

మిట్స్ జాతీయస్థాయి ర్యాంకు

విశాలాంధ్ర -మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె (మిట్స్) కళాశాల నందు జాతీయ స్థాయి లో ఎఎఎ రేటింగ్ లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్హాన్స్ లెర్నింగ్ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాసు వారు స్వయం అను పేరుతో నిర్వహించిన సర్టిఫికెట్ కోర్స్ కు ఆన్లైన్ పరీక్ష లో విద్యార్థులకు అందించే వివిధ సర్టిఫికేట్ కోర్సుల ర్యాంకింగ్స్లో రాష్ట్రవ్యాప్తంగా మొదటి ర్యాంక్ మరియు దేశవ్యాప్తంగా ఆరో ర్యాంక్ సాధించిందని ఆయన తెలిపారు. జూలై-డిసెంబర్ 2022 సెషన్లో 3270 మంది రిజిస్టర్ చేసుకోగా ఇందులో 1349 మంది ఎలైట్ లోను, 667 మంది సిల్వర్ లోను, 19 మంది గోల్డ్ లోను, 766 సక్సెసఫుల్ లోను, 98 మంది కంప్లీట్ లోను సర్టిఫికెట్ లు పొందారని ఆయన అన్నారు. ఈ ఘనత సాధిచడానికి కృషిచేసిన విద్యార్థులను మరియు అధ్యాపకులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కృతతలు తెలిపారు.

వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం నియోజకవర్గంలోని ఐదు మండలాలు కోడూరు, చిట్వేల్, ఓబులవారిపల్లి, పుల్లం పేట, పెనగలూరు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు ప్రముఖులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, వైసిపి పార్టీ కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ను కలిసి పూలబోకేలు అందజేసి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలు, పూలమాలు, పూల బోకేలతో ఎమ్మెల్యేని ముంచెత్తారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పి సంతోషాన్ని అందరితో పంచుకున్నారు. పార్టీ కార్యాలయం జనంతో నిండిపోయింది. కేకు కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఆలయాలలో నూతన సంవత్సర సందడి పెరిగిపోయింది. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఆయా పార్టీల కార్యకర్తలు తమ నేతల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి అభిమానాన్ని చాటుకున్నారు. 2023 సంవత్సరంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది, అందువల్ల ఇప్పటినుంచే నాయకులు తమ బలాన్ని చాటుకొనేందుకు ముమ్మర ప్రయత్నాలు మొదలుపెట్టారు.

డాక్టర్ రవీంద్ర నాయక్ మృతి

విశాలాంధ్ర -మదనపల్లి: పట్టణంలో ప్రఖ్యాతి పేరుగాంచిన నాయక్ ఆసుపత్రి డాక్టర్ రవీంద్ర నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు. మదనపల్లెలో పట్టణంలో నాయక్ డాక్టర్ అంటే తెలియని వారు ఉండరు ఆయన సేవలు నేటికీ మరువలేనివి అనంతపూర్ జిల్లా బుక్కపట్నం మండలం నరసింహ పల్లి తండాకు చెందిన డాక్టర్ రవీంద్ర నాయక్ 1951లో జనవరి 25 లో జన్మించారు. మారుమూల గ్రామ ప్రాంతంలో విద్యను అభ్యసించి తొలి ప్రయత్నం లోనే మెడికల్ సీటు సాధించారు. వైద్య విద్య పూర్తి అయిన తర్వాత ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మదనపల్లి ఆయన సేవలు పేదవారికి అందించారు.

వెల్ విషర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర -మదనపల్లి: ఆంగ్ల నూతన సంవత్సరాది సందర్భంగా వెల్ విషర్స్ ఫ్రెండ్స్ సపోర్ట్ సంస్థల ఆధ్వర్యంలో ప్రభుత్వ రక్త నిధి కేంద్రం లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో యాభై మంది సభ్యులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్త నిధి కేంద్ర డాక్టర్ అమరావతి గారు మాట్లాడుతూ "రక్తదాన శిబిరం" తో నూతన సంవత్సరాన్ని ఆరంభించడం శుభ పరిమాణమని , యువత ప్రతి సందర్భాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో నిర్వహించాలని పిలుపునిచ్చారు . "వెల్ విషర్స్" నిర్వాహకులు గిరీష్ మాట్లాడుతూ , అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన రోగులు దేశవ్యాప్తం గా లక్షలాది సంఖ్య లో రక్తదాతల వివరాలు కలిగిన ఫ్రెండ్స్ సపోర్ట్ మొబైల్ ఆప్ మరియు వెబ్సైట్ ని సందర్శించాలని , ఆసక్తి గల రక్తదాతలు ఈ ఆప్ లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ రక్తదాన శిబిరం లో రక్త నిధి కేంద్ర సిబ్బంది , వెల్ విషర్స్ సభ్యులు విజయ్ , రెడ్డి శేషు , మురళీకృష్ణ , హరి బాబు , జ్ఞానేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గుర్రంకొండలో పర్యాటకుల సందడి

విశాలాంధ్ర-గుర్రంకొండ: టిప్పు సుల్తాన్ పరిపాలనలో పేరుగాంచిన గుర్రంకొండ లో నూతన సంవత్సర పురస్కరించుకొని పర్యాటకులు ఆదివారం భారీగా తరలివచ్చి ఆనందావస్తవాల్ల ఆహ్లాదకరమైన వాతావరణానికి పకృతి అందాలకు నిలవైన గుర్రముకొండ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి సుదీర ప్రాంతాల నుంచి పర్యాటకులు రావడం సంవత్సరం సంవత్సరం ఆనవాయితిగా వస్తుం ది కరోనా ప్రభావం ఇప్పటివరకు పెద్దగా కనిపించకపోవడంతో ఈసారి కొండపైకి పర్యాటకులు భారీగా తరలివచ్చారు. శనివారం ప్రారంభమైన రద్దీ కొండపై టిప్పు సుల్తాన్ నిర్మించిన ఆనాటి కట్టడాలను చూసి ఆనంద పర్వతాలయ్యారు కొండ కింద ఏనుగుల చెరువు మీర్జాపూర్ సమాధిని దర్శించుకున్నారు.ఈ ఎడాదికి వీడ్కోలు పలకడంతో పాటు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలు చేసుకున్నారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

విశాలాంధ్ర - రామాపురం : నూతన యాడాది లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకుందామని వారు తెలిపారు రామాపురం మండలంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు అన్ని శాఖల అధికారులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధితో పరుగులు తీద్దామన్నారు. గతేడా అది తీపి చేదు సంఘటనలను జ్ఞాపకాలుగా పెట్టుకొని కొత్త ఆశలతో నూతన సంవత్సరంలో అభివృద్ధి వైపు సాగుదామని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కేవాలనంద ఆశ్రమంలో ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుభిక్షంగా సంతోషం గా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వ నాథరెడ్డి, జడ్పిటిసి మాసన్న వెంకటరమణ.వైసిపి స్టేట్ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి,అన్నమయ్య జిల్లా ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్, చెన్నారెడ్డి, సూర వెంకటరామిరెడ్డి, జిల్లా విజిలెన్స్ మ్యానిటరీ కమిటీ మెంబర్ శివశంకర్, దువ్వూరు ఆంజనేయులు, ఓబులేసు, శివ శంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మహా విష్ణు దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనం

విశాలాంధ్ర -రామాపురం : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవస్థానం మండలంలోని కంబారాయిని గుట్టపై నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ద్వారా భక్తులకు మహావిష్ణువును దర్శించుకునే భాగ్యాన్ని కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి కుమ్మరపల్లి గ్రామ సర్పంచ్ ముక్కోటి భారతి తెలిపారు. ఆదివారం నూతన సంవత్సర వేడుకల్లో సందర్భంగా మహావిష్ణు దేవస్థానంలో శాస్త్రవేత్తంగా వేద పండితుల మధ్య స్వామివారికి అంకురార్పణ కలశాభిషేకం నిర్వహించి వచ్చిన భక్తాదులకు స్వామిని దర్శించుకునే భాగ్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మూడు రోజులు పాటు సాయి మహిళా కళాశాల యా జమాన్య చలమారెడ్డి సతీమణి బసమ్మ లో పాల్గొన్నారు. వేకువ జాము నుంచే స్వామిని దర్శించుకు నేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి భక్తుల పెద్ద ఎత్తున తంబారాయిని గుట్టకు చేరుకొని మహావిష్ణువును దర్శించుకున్నారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా స్వామిని దర్శించుకున్న తర్వాత మహా ప్రసాదంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కన్నుల పండగగా ఆరాధన ఉత్సవం

విశాలాంధ్ర-రామాపురం : ఎంతో మహిమాన్విత మైన శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామీజీ ఆరాధన ఉత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా జరిగాయి. స్వామివారి ఆరాధన ఉత్సవాలు ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి రెండవ తేదీ వరకు అత్యంత భక్తిని శ్రద్ధలతో భక్తులు స్వామివారి ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తారు. స్వామీజీ ఎంతో మహిమాన్వితమైన శక్తి కలవాడని స్వామి భక్తులు అనంతపురం, చిత్తూరు కడప కర్నూలు నెల్లూరుకు చెందిన వారు అధికంగా ఉన్నారు. స్వామివారు చేసి ఎన్నో రకాల వ్యాధులను నయం చేసి ప్రజల మన్నలను కోరి ప్రజా శ్రేయస్య జీవితంగా జీవించాడని చివరికి జీవ సమాధి పొందాడని స్వామివారి ఉత్సవాల్లో శనివారం నుంచి భక్తాదులు స్వామివారి దేవస్థానానికి చేరుకుని చెక్క భజనలు భక్తి గీతాలు హరికథ గానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కుమారుడు చిన్నమరాజు తన కుమారులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పెద్దఎత్తున భక్తులు చేరుకొని స్వామివారి కృపకు పాత్రులై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వెలిగల్లు జలాశయం వద్ద పర్యాటకుల సందడే సందడి

విశాలాంధ్ర-గాలివీడు: కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ వెలిగల్లు జలాశయం వద్ద సందడే సందడిగా పర్యాటకులు తో పోటెత్తింది. 2023కి స్వాగతం పలుకుతూ యువత ఉత్సాహంతో న్యూ ఇయర్ కేక్ లు కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటలు కాగానే 2023కి స్వాగతం పలుకుతూ మండలంలోని పలు గ్రామాల్లో సందడి నెలకొంది. కేక్ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొంటూ సంబరాలు చేసుకున్నారు. మహిళలు, చిన్నా రులు ఉత్సాహంగా ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేసి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. అలాగే వెలిగల్లు ప్రాజెక్టు అన్నమయ్య జిల్లా పెద్దమండెం,తంబళ్లపల్లెలు, సరిహద్దు జిల్లా శ్రీ సత్యసాయి జిల్లాలోని సరిహద్దు మండలాల్లోని ఎన్ పి కుంట,గాండ్లపెంట ,కదిరి ప్రాంతాలనుంచి, వైఎస్సార్ జిల్లాలోని చక్రాయ పేట తదితర ప్రాంతల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకు లు వచ్చారు. పార్కులో పిల్లలు, పెద్దలు ఉల్లాసంగా గడిపారు.ప్రాజెక్టు ఒక గేటు ద్వారా నీరు విడుదలయి ఆ ప్రవాహాన్ని పర్యాటకులు తిలకించారు.ప్రాజెక్టు పార్కు పక్కనే ఉన్న సహజ సిద్ధంగా ఏర్పడిన గండి మడుగు ఉమామహేశ్వరస్వామిని పర్యాటకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తనివితీరారు.

దళితుల ఆత్మగౌరవ పోరాటమే భీమా కోరేగావ్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 205వ భీమా కోరేగావ్ విజయోత్సవ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత లెక్చరర్ సి.చంద్రయ్య,మాలమహానాడు సీనియ ర్ నాయకులు కె. గట్టప్ప,రాష్ట్ర గిరిజన సమైక్య నాయకులు కిల్లా విజయ్ లు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి భీమా కోరేగావ్ విజయోత్సవ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1818 జనవరి 1న యుద్ధ రంగంలో ప్రాణాలు కోల్పోయిన వీరజావాన్లకు వందనం అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య, ఆర్, ఓబులయ్య, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, అంబేద్కర్ సేవాదళ్ నాయకులు మచ్చ రెడ్డయ్య, మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున,మండల ప్రధాన కార్యదర్శి రేగంటి హరిబాబు,మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్,మండల కోశాధికారి మద్దెల బాలగంగాధర్,గుర్రం లోకనాథం, అరిపెంట ఆనంద్,మద్దెల జనార్దన్, జి,విజయ్, జి,రవీంద్రబాబుబి, నాగార్జున, పాల్గొన్నారు.